www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 11 జనవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నేతల అక్రమ అరెస్టులు దారుణం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు
'చలో కావలి' కార్యక్రమంలో పాల్గొన్న నేతలను, ఉద్యమారులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని డాక్టర్ రామ చంద్రారెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో దళితులపై చోటు చేసుకుంటున్న వరుస సంఘటనలను నిరసిస్తూ చలో కావలి కార్యక్ర మంలో పాల్గొనేందుకు వెళ్తున్న టిడిపి, సిపిఎం, సిపిఐ, కెవిపిఎస్, న్యూ డెమోక్రసి సభ్యులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. జిల్లాలోని దగదర్తి మండలంలో తేజ అనే దళిత యువకుడిపై వైసిపి నేత మహేష్‌నాయుడు, అతని అను చరులు మరణాయుధాలతో దాడికి పాల్పడ్డార న్నారు. గొల్ల కందుకూరులో ఉదయగిరి నారా యణ అనే వ్యక్తి ఘటన మరువక ముందే మర్రిపాడు ప్రాంతంలో మరో ఘటన చోటు చేసుకుందన్నారు. ఇలా దళితులపై వరుస దాడులను నిరసిస్తూ టిడిపి, వామపక్షాలు, కె.వి.పి.ఎస్ , న్యూ డెమోక్రసీల సంయుక్త ఆధ్వ ర్యంలో 'చలో కావలి' కార్యక్రమానికి పిలుపు నిచ్చాయన్నారు. ఈ పిలుపునందుకున వెళ్తున్న సిపిఎం నాయకులు పెంచలయ్య, మాల్యాద్రి, కెవిపిఎస్ నాయకులు ఎ. తిరుపాల్‌ను, అమీర్ బాషాను, న్యూ డెమోక్రసీ సభ్యులు భాస్కర్‌ను, సిపిఐ, టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిఒ నెంబరు ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జిల్లాలో దళితులు, మైనార్టీలపైన దాడులు పెరిగిపోయాయన్నారు. ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండిం చాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 2023 నూతన సంవత్సరం కానుకగా జిఒ నెంబరు ఒకటిని ప్రజలకు ఇచ్చిందని ఎద్దేవా చేవారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. ఇలాగే వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

త్యాగం ఎవరు చేయాలి..?

టిడిపి, జనసేన పొత్తు పొడుపు - నేతల్లో ఆందోళన

అసెంబ్లీ
ఎన్నికలకు రాజకీయపార్టీల మధ్య పొత్తుల హడావుడి అప్పుడే సాగుతోంది. ప్రధానంగా టిడిపి, జనసేన పార్టీల మధ్య పొత్తు ఉంటుందని తెలుస్తోంది. అందుకు అనుగుణంగా అధినేతల కదలికలున్నాయి. నేపథ్యంలో జిల్లాలో ఎవరు త్యాగం చేయాల్సి వస్తుందో తెలియక ఇరుపార్టీల నేతల మధ్య అప్పుడు ఆందోళన నెలకొంది. ఇటీవల చంద్రబాబునాయుడు పార్టీ నేతలు త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనసేనకు జిల్లాలో ఒక్కస్థానం ఇస్తే అది ఏది అనేది కూడా విస్తృతంగా చర్చసాగుతోంది. నెల్లూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో జనసేన పార్టీల నుంచి అభ్యర్థులు కనిపిస్తున్నారు. ఇక్కడ నుంచి ఎవరు రంగంలో ఉంటారు. ఇరుపార్టీలను వేధిస్తోంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
2024 సార్వత్రిక ఎన్నికలు అన్ని పార్టీలకు ఎంతో ప్రాధాన్యత కలిగినవి. అధికార వైసిపి పదవిని కాపాడుకోడానికి ప్రయత్నాలు చేస్తుండగా, టిడిపి అధికారంలోకి రావడానికి తహతహలాడుతోంది. ఒంటరిగా వెళ్లడం కంటే మిత్రులతో కలిసి వెళ్లాలని టిడిపి అధినేత భావిస్తున్నట్లు తెలుస్తోంది. వైసిపి ఒంటరిగానే బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపి మాత్రం ప్రస్తుతం జనసేన, సిపిఐ, బిజెపితో కలిసి పోటీచేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇటీవల మూడు రోజులు నెల్లూరు జిల్లాలో పర్యటించిన చంద్రబాబునాయుడు ఇతర పార్టీల నుంచి ఎవరు వచ్చినా పార్టీ ఆహ్వానిస్తుంది. మంచి వారికి అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రయోజనం కోసం తమ పార్టీ నేతలు త్యాగాలకు సిద్ధంగా ఉండాలని, తాగ్యాలు తమకు కొత్తేమి కాదని స్పష్టం చేశారు. అప్పటి నుంచి టిడిపి నేతల్లో గుబులు పట్టుకుంది. పొత్తుల్లో ఏ పార్టీ ఎక్కడ నుంచి టికెట్ అడుగుతుంది. మన పరిస్థితి ఏమిటనే విషయంలో టిడిపి నేతల్లో ఆందోళన నెలకొంది. కొత్త జిల్లాల ప్రకారం 8 అసెంబ్లీ, రెండు నియోజకవర్గాలు వస్తున్నాయి. నెల్లూరు, నెల్లూరురూరల్, సర్వేపల్లి, కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు నియోజకవర్గాలు జిల్లా పరిధిలోకి వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నేతలు ఈ నియోజకవర్గాల పై కన్నెసి తామే అభ్యర్థులమని తిరుగుతున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు నగరం నుంచి మాజీ మంత్రి పి.నారాయణ, కోవూరు నుంచి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, ఉదయగిరి నుంచి బొల్లినేని రామరావు, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కందుకూరు నుంచి ఇంటూరు నాగేశ్వరరావు ఉంటారని ప్రచారం సాగుతోంది. ఆత్మకూరు, కావలి, నియోజకవర్గాల్లో కొత్త వ్యక్తులు వస్తారని, తెలుస్తోంది. పార్టీనేతలు విస్తృతంగా పర్యటిం చకపోయినా వీరే ఉంటారని సమాచారం. నెల్లూరు నగరం నుంచి మంత్రి నారాయణే ఉంటారని, ఎన్నికల సమయంలో వస్తారని ఆపార్టీ నేతలు చెబుతున్నారు టిడిపి, జనసేన పార్టీల మధ్య పొత్తు కుదిరితే పరిస్థితి ఏమిటనే అర్థం కావడం లేదు. జనసేన రాష్ట్రవ్యాపితంగా 26 స్థానాల నుంచి పోటీ చేస్తుందని ఆపార్టీనేతలంటున్నారు. అందులో నెల్లూరు జిల్లా ఉంటుందా అంటే అనుమానమే.

పి నారాయణ, మాజీ మంత్రి, (టిడిపి) | కేతంరెడ్డి వినోద్‌రెడ్డి (జనసేన) | అబ్దుల్ అజీజ్ , టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి | మనుక్రాంత్‌రెడ్డి (జనసేన)

త్యాగం ఎవరు చేయాలి..?

టిడిపి, జనసేన పోటీ చేస్తే ఏ టికెట్ జనసేనకు కేటాయిస్తారనే విషయంపై ఇప్పటి నుంచే చర్చసాగుతోంది. ప్రస్తుతం జనసేనకు నెల్లూరు నగరం నుంచి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ప్రముఖంగా కనిపిస్తున్నారు. దాదాపు 238 రోజుల నుంచి పవనన్న ప్రజా బాట పేరుతో నగర నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ఇంటింటికి తిరిగి పవన్‌ను సిఎం చేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. టిడిపి నాయకులు తిరగకపోయినా వినోద్‌రెడ్డి భారీగా ఖర్చుచేసుకొని పర్యటిస్తున్నారు. జనసేనలో రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్‌వద్ద ప్రత్యేక గుర్తింపు పెంచుకున్నారు. ఆపార్టీలో ఎవరు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం లేదు. నెల్లూరు రూరల్ నుంచి మనుక్రాంత్‌రెడ్డి ఉన్నా అప్పుడప్పుడు తానున్నాంటూ కనిపిస్తున్నారు. జనసేన సీటు అడిగితే ఈ రెండు నియోజకవర్గాలపై దృష్టిపెట్టే అవకా శాలున్నాయి. ఇప్పుడు నలుగురు నేతల మధ్య దోబుచులాట సాగు తున్నట్లు కనిపిస్తుంది. పి.నారాయణ స్పష్టత ఇవ్వకపోతే జన సేనకు ఈ సీటు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. 2019 ఎన్నికల్లో ఆ రెండు నియోజకవర్గాల్లో ఈ నలుగురు అభ్యర్థులే పోటీ చేశారు. ఎవరికి ఇచ్చినా ఒకరు త్యాగం చేసే పరిస్థితులు కనిపి స్తున్నాయి. రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరగవచ్చు. ఏం జరుగుతుందో చూడాలి.

12న సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు
ఈ నెల 12న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వహణ కమిటీ కార్యదర్శి ఆర్ నగేష్ తెలిపారు. మంగళవారం నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జనవరి 12న సంక్రాంతి సంబరాలను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మరుగున పడిపోతున్న జానపద కళారూపాలను చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చదువే ప్రపంచంగా బతుకుతున్న విద్యార్థులకు ఘనమైన మన సంస్కృతిని పరిచయం చేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మహిళలచే రంగవల్లుల పోటీలు, గంగిరెద్దుల ఆటలు, జడకోపు, కోలాటం, శాస్త్రీయ నృత్యాలు, యోగివేమన నాటకం వంటి కార్యక్రమాలను జనవరి 12వ తారీకు మధ్యాహ్నం 3 గం.ల నుంచి నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ ముఖ్యకార్యదర్శి చిరంజీవి, 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ట్రస్ట్ నిర్వహణ కమిటీ సభ్యులు యం. పుల్లయ్య, జయరామ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రజా నాట్య మండలి సీనియర్ నాయకులు విజయ్ కుమార్, జక్కా వెంకయ్య సహకార స్టోర్స్ కార్యదర్శి యల్. వెంకటేశ్వర్లు, మహిళా సంఘం సభ్యులు విజయలక్ష్మి, శ్రావణి, లావణ్య ఉన్నారు.

డ్రెయిన్ అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా జరుగుతున్న హడ్కో మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైను అభివద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా పనులు, భూగర్భ డ్రైను పనులను అన్ని డివిజనుల్లో వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజారోగ్య శాఖ ఎస్.ఈ గోపాల్ రెడ్డి, ఈ.ఈ మదర్సా అలీ, నగర పాలక సంస్థ ఇంజి నీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు పటిష్ట చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా బోడిగాడి తోటలోని సమధుల తోటలో నిర్వహించే పెద్దల పండుగలో పారిశుధ్య నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. అధికారులతో కలిసి స్థానిక బోడిగాడి తోటలో జరుగుతున్న పెద్దల పండుగ నిర్వహణ ఏర్పాట్లు, పారిశుధ్య పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, చంద్రయ్య, అనిల్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

దాడుల నివారణకు చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : కావలిలో ఇటీవల జరిగిన దాడుల వ్యవహారంలో పోలీసులు వేగంగా స్పందించారని ఎస్‌పి సిహెచ్ విజయారావు అన్నారు.. మంగళవారం ఆయన నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైని అన్ని సెక్షన్స్‌లో కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తున్నామన్నారు. కరుణాకర్ ఆత్మహత్య ఘటనకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేయడం, నిందితులను అరెస్టు చేయడం, కోర్టుకు హాజరు పరచడం, పక్కాగా నిందితులపై ఛార్జిషీట్ నమోదు చేశామన్నారు. ఇటీవల కావలి జిల్లాలో పెట్రోల్ బంకులో పనిచేస్తున్న తేజా అనే యువకుడిపై చోటు చేసుకున్న దాడికి సంబంధించిన సిసి పుటేజీ పరిశీలించామని, ఈ దాడికి సంబంధం ఉన్న అందరికి అరెస్టు చేసి కోర్టు హాజరు పరిచామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు దర్యాప్తు చేస్తారన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కోడి పందాలు నిర్వహిస్తే పందెం రాయుళ్లతో పాటు అందుకు కారకుల పైనా కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ కె. ఇంద్రాసేనా రెడ్డి హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పండుగ నేపథ్యంలో కోడిపందేలు నిర్వహిస్తే నిర్వాహకులు, క్రీడాకారులు, భూమి యజమానులు, కోడి కత్తి తయారీదారులు, అమ్మకందారులు తదితరులపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మైదానాలు, ప్రదేశాలను జిపిఎస్‌తో అనుసంధానం చేస్తామని ఇంద్రసేనా రెడ్డి చెప్పారు.కోడిపందాల నిర్వాహకులకు భూములు ఇస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు అంబేద్కర్ విగ్రహం కూడలిలో ధమ్మచక్ర ఫౌండేషన్, ఒంగోలు బుద్ధ విహార ట్రస్టు ఆధ్వర్యంలో బుద్ధుని జీవిత ఘట్టాలతో కూడిన క్యాలెండర్‌ను మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ కొమ్మూరి కనకారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనకారావు, అధ్యక్షత వహించిన ఉపాసకులు గాండ్లహరి ప్రసాద్ మాట్లాడారు. గేరాచిరంజీవి ,రావులకొల్లు బ్రహ్మానందం, ముప్పవరపు కిషోర్, గేరామనోహర్, కామాక్షి, వంకాయలపాటి లాజరు ,చనమాలకోటేశ్వరరావు, చంద్రా ,అశోక్,సూరపోగు అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలి : వైసిపి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణం, రూరల్ మండల వైసిపి సచివాలయం కన్వీనర్ల సమావేశం మంగళవారం స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి, పరిశీలకులు కొమ్మూరి కనకారావు పాల్గొన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందించటానికి జగన్మోహన్ రెడ్డి సచివాలయం కన్వీనరులను నియమించారన్నారు. త్వరలో గహసారథులను వస్తారన్నారు. వీరు సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ ను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. పరిశీలకులు కొమ్మూరికనకారావు మాట్లాడుతూ ఎంతో అనుభవజ్ఞులైన సీనియర్ నాయకులు మహీధర్ రెడ్డి దగ్గర పార్టీ నాయకులుగా పనిచేయడం సంతోషకరమన్నారు. సచివాలయం కన్వీనర్ లు సైనికుల్లాగా పనిచేయాలన్నారు. తొలుత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పూర్తయి నాలుగేళ్ల అయిన సందర్భంగా ఎంఎల్ఏ, కనకరావు కేక్ కట్ చేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ఆయా ఉద్యోగాలకు దరఖాస్తులు

గుడ్లూరు : మండలంలోని ఖాళీగా ఉన్న నాలుగు అంగన్‌వాడీ ఆయా ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కామేశ్వరి మంగళవారం తెలిపారు. మండలంలో ఏలూరుపాడు(ఎస్‌సి) బసిరెడ్డి పాలెం, (ఓసి) దారఖానుపాడు, (బిసి డి) రిజర్వేషన్లు ఖరారు చేసి తెలిపారు.ఈనెల 24వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అక్రమ అరెస్టులపై ఖండన

కందుకూరు : జిల్లాలోని కావలిలో దళితుడిపై వైసిపి నాయకుడు చేసిన దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ టిడిపి చలో కావలి కార్యక్రమం పిలుపులో భాగంగా సిపిఐ కావలి నియోజకవర్గం నాయకులను అరెస్టు చేయటం దారుణమని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. పోలీసులు పభుత్వం మెప్పు కోసం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. రాజకీయ నాయకులను అరెస్టు చేసి గహనిర్బంధాలు చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్ ,ఏఐవైఎఫ్ అధ్యక్షులు చేవూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరణలు

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

నెల్లూరు : ఈ నెల18 నుంచి 22 వరకు బెంగుళూరులో జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆత్మకూరు బస్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ బి. రాంబాబు, పి.సుధాకర్, నగర కమిటీ సభ్యులు . అంకయ్య, చెంచులు, వి. రవికుమార్, సుబ్బారెడ్డి, రమేష్, రత్తయ్య, నాగూర్, మురళి, వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

బెంగళూరులో జనవరి 18 –23 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతున్న సందర్భంగా జయప్రదం చేయాలని కోరుతూ. వేదాయపాలెంలోని సిఐటియు నెల్లూరు రూరల్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఒ నెంబర్: 1ని రద్దు చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు. అజయ్ కుమార్ , సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ అధ్యక్షత వహించారు. రూరల్ సిఐటియు కార్యదర్శి వర్గ సభ్యులు దేవతార్ డి సంపత్ కుమార్, బత్తల కష్ణయ్య, ఎం.సుధాకర్, సిహెచ్ సుజాతమ్మ, అంజిరెడ్డి,ఎస్‌కె ఖలీల్, తిరుపాల్ రూరల్ కమిటీ సభ్యులు, శంషాద్, దేశ మూర్తి, దేవతాటి లవన్‌కుమార్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : సిఎంజగన్మోహన్ రెడ్డి ప్రజల గొంతు నొక్కేందుకు కుట్రలు చేస్తున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విమర్శించారు. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో జరుగుతున్న 17వ జాతీయ సిఐటీయు మహాసభలను పురస్కరించుకొని తోటపల్లిగూడూరు మండలం నరుకూరులోని జక్కా వెంకయ్య స్మారక భవనం వద్ద సిఐఐయు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. నెల్లూరు జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్, గౌరవ అధ్యక్షులు వేగూరు వెంకయ్య పాల్గొని మాట్లాడారు. టిపి గూడూరు సిఐటియు మండల అధ్యక్షులు మస్తానమ్మ, ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశు రామయ్య, ట్రెజరర్ శివ, వెంకట శేషయ్య, గణేష్, కనకయ్య, భాష, బాబు ఇందు కూరుపేట మండల సిఐటీయు లీగల్ అడ్వైజర్ శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉలవపాడు : సిఐటియు అఖిలభారత మహాసభలు ఈనెల 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరుగుతున్న జరుగుతున్న నేపథ్యంలో మంగళ వారం ఉలవపాడులో ఆటోస్టాండ్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. సిఐటియు, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి. గౌస్ బాషా, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు సి.హెచ్ ఇందిరావతి ,ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.డి జహీర్, డి కోటేశ్వరరావు నాయకులు సుల్తాన్, ఉలవపాడు మండల ముఠా వర్కర్ యూనియన్ నాయకులు చింతల రవి సిహెచ్ ముసలయ్య దామతోటి వేణు, పంచాయతీ వర్కర్స్ యూని యన్ నాయకులు ఏ విజయ్ బాబు అంగన్వాడీలు ప్రవీణ,గీత, ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డిఎం రాయుడు, సిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 22వ తేది వరకు బెంగుళూరులో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వివిపాలెం తహశిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీలకు ముఖయాప్‌ను రద్దు చేయాలని, గ్రాట్యుటీ, కనీస వేతనాలు అమలుచేయాలని కోరుతూ తహశిల్దార్ కెవిబిటి సుందరమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి సాదు చెన్నకేశవులు, జిల్లాకమిటి సభ్యులు ఆర్ సరస్వతి, ఎస్‌డి గౌస్‌బాషా, బి మార్తమ్మ, కార్యకర్తలు జ్యోతి, ఎ మల్లిక, ఎం గోవిందమ్మ, కె నారాయణమ్మ, విజయమ్మ, సుజాత, వి వరలక్ష్మి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్, డిఎం రాయుడు పాల్గొన్నారు.

నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో

నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

ఉలవపాడులో..

తోటపల్లిగూడూరులో..



వలేటివారిపాలెంలో..

'ఆక్స్‌ఫర్డ్'లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న ఆక్సఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. భోగిమంటలతో ప్రారంభమైన కార్యక్రమం విద్యార్థుల గంగిరెద్దుల వేషాలు, హరిదాసుల వేషాలతో చూపరలను ఆకర్షిం చాయి. ఆక్సఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడు తూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేస్తుందని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బాలభాస్కర్ మాట్లాడుతూ భారతీయ పండగల్లో గొప్పగా జరుపుకునే సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సిరిసంపదలు నింపుతుందని తెలియజేశారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి నరేంద్ర, ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'గాయత్రి'లో ..

:కందుకూరు గాయత్రీ కాలేజ్ కరస్పాండెంట్ రామకష్ణ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు కోలాహలంగా మంగళ వారం జరిగాయి. ముగ్గులపోటీలు, కుర్చీలాటలు,జానపదపాటులు నిర్వహించారు. కబడ్డీ, కోకో,క్రికెట్ వంటిటి పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్స్ ఉషాచంద్రిక, గీతా శ్రీనివాసరావు, డైరెక్టర్ భరధ్వాజ్, లెక్చరర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు

'టిఆర్ఆర్' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి -కందుకూరు
స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. 66వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 బాస్కెట్ బాల్ బాల, బాలికల పోటీలు ఈనెల 7 నుండి 9 వరకు జరిగాయి. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు చదలవాడ హేమంత్, కె స్రవంతి రాష్ట్రస్థాయి బిస్కెట్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి అండర్ 19 స్కూల్ గేమ్ పోటీలలో వీపాల్గొంటారు. అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రజట్టుకు ఎంపిక కాపాడిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు, పిడి టి సుబ్బారావు, సిబ్బంది అభినందించారు.

చదలవాడ హేమంత్

కె స్రవంతి

'ఇంటూరి'కి లోకేష్ అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, లోకేష్‌ని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం హైదరాబాద్‌లో మర్యా దపూర్వకంగా కలిశారు. ఇటీవల కందుకూరులో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాట, పోలీసుల వైఫల్యాన్ని లోకేష్‌కి వివరించారు. సుమారు 40 వేల మంది తరలివస్తారని ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ, సరైన బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం వల్లే దుర్ఘటన జరిగిందని తెలిపారు. ఊహించినట్టుగానే, జగన్మోహన్ రెడ్డి చేతకాని పరిపాలనతో ఇబ్బందులు పడుతున్న వారంతా వేల సంఖ్యలో స్వచ్ఛందంగా తరలిరావడంతోనే అనుకోకుండా ప్రమాదం జరిగిందన్నారు. తొక్కిసలాటలో 8 మంది కార్యకర్తలు చనిపోగా నారా చంద్రబాబు నాయుడు వారందరి ఇళ్లకు స్వయంగా వెళ్లి నివాళులర్పించడం, కుటుంబ సభ్యులను ఓదార్చడంతోపాటు ఆర్థిక సహాయం అందించడం వల్ల పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, కార్యక్రమాల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్న లోకేష్ సమర్థవంతంగా పనిచేస్తున్నారంటూ నాగేశ్వరరావుని అభినందించారు. వచ్చే ఎన్నికల్లో కందుకూరులో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లాలని సూచించారు.లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ పార్టీ నాయకుడు రాజవరపు మాలకొండయ్య కూడా నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

లోకేష్‌ను సత్కరిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

రక్షణ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పొగాకు బోర్డు 26 వేలం కేంద్రం పరిధిలో పోన్నలూరు మండలం ఉప్పలదిన్నెలో జిపి ఐ కంపెనీ వారు పొగాకు బోర్డు ఆధ్వర్యంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. జిపిఐ ప్రతినిధి పి కష్ణ ప్రేమ్ మాట్లాడారు. జీ పి ఐ కంపెనీ నుండి పి. కష్ణ ప్రేమ్, ఉన్నం శ్రీనివాస్, బోర్డ్ తరపున వేలం నిర్వహణా అధికారి మీనా, ఫీల్డ్ ఆఫీసర్ ఉపెంద్ర ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మానుగుంట

ప్రజాశక్తి - లింగసముద్రం
అర్హులందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేరుకూరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ మానుగుంట మహీ ధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మాల కొండ్రాయునిపాలెం సచివాలయం పరిధిలోని విశ్వనాధపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు ఎంఎల్ఏ మహీధర్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఎంఎల్ఎ ఇంటింటా తిరుగుతూ వారు పొందిన సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతున్న సమయంలో పలువురు గ్రామంలో అంతర్గత రహదారులు, మురుగునీళ్ల పారుదలకు సైడు కాలువులు ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఎంఎల్ఎ స్పందిస్తూ ప్రతి సచివాలయానికి ప్రభుత్వం 20 లక్షలు మంజూరు చేస్తుందని, వాటిద్వారా గ్రామంలో పనులు చేయించుకోవాలన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ

వ్యవసాయాధికారి తీరుపై ఎంఎల్ఎ ఆగ్రహం

గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి కొందరు రైతు భరోసా నగదు పడటం లేదని ఫిర్యాదు చేవారు. ఆయన అక్కడే ఉన్న మండల వ్యవసాయాధికారిని ప్రశ్నించారు. సమాధాన చెప్పకపోవడం,గ్రామంలో అలాంటి పరిస్థితి చాలా మందికి ఉండటంతో వ్యవసాయాధికారి, సచివాలయం సిబ్బంది పనితీరు పట్ల ఎంఎల్ఎ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు పడతావని మందలించారు. నియోజవర్గ పరిశీలకులు కనకరావు, ఎంపిపి పెన్నా కృష్ణయ్య,ఎఎంసి వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు, మండల కన్వీనర్ తిరు పతిరెడ్డి, మండల వైసిపి మీడియా అధికార ప్రతినిధి వరికూటి క్రిష్ణారెడ్డి,తహశీల్ధార్ సుధాకర్, ఎంపిడిఓ చంద్రసేన్,వైసిపి నాయకలు రాచగర్ల మాలకొండయ్య,తాటిబోయిన హరిబాబు, గంగాడి కొండయ్య,రాచగర్ల సురేష్,సర్పంచ్‌లు పి.రాఘవులు, డి. సీతారామయ్య, వి.శ్రీనివాసులు,డి. మల్లిఖర్జున, ఎంపిటిసి వి.చెన్నకేవవరెడ్డి ఉన్నారు.

మోడల్ స్కూల్లో డిప్యూటీ డిఇఒ సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం ఏపి మోడల్ స్కూల్ను మంగళవారం డిప్యూటీ డిఇఒ హరిప్రసాద్ సందర్శించారు. బాలికల హాస్టల్లో ఇటీవల ఓ వ్యక్తి చొరబడడంతో హాస్టల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఇప్పటివరకూ కేసు మాత్రం ముందుకు సాగలేదు. తాజాగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు హాస్టల్లో జరిగిన ఘటనపై డిప్యూటీ డిఇఒ విచారణ చేపట్టారు. విచారణ నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఘటన జరిగి నెలలు గడుస్తున్న ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. స్కూల్లో జరిగిన ఘటనపై విచారణకు వచ్చిన అధికారులు సైతం తూ.తూ. మంత్రంగానే విచారణ చేస్తున్నారు. మరి ఈ ఘటనపై అధికారులు ఏం తేలుస్తారో వేచి చూడాల్సి ఉంది.

సంగంలో వైఎస్ఆర్ పొలంబడి

ప్రజాశక్తి-సంగం

సంగం గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ వ్యవసాయ సహాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ శ్రీహరి పాల్గొని రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పొలంలో వ్యాపించే పలు రకాల తెగుళ్ళ గురించి, సస్యరక్షణ చర్యలు తగు సూచనలను అందజేశారు. వరి పంటకు మెడ విరుపు, అగ్గి తెగులు వ్యాపిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో పొలంబడిలో భాగంగా రైతులకు బ్యాలెట్ బాక్స్ టెస్ట్ నిర్వహించారు. రబీ సీజన్కు సంబంధించి ఈక్రాప్ నమోదు ప్రక్రియ 25వ తేదీలోపు ముగిస్తుందని, కావున గ్రామంలో పంట వేసిన ప్రతిఒక్క రైతు ఆర్బికెలో నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సంగం గ్రామ వివిఎం ఎస్.ప్రసూన, ఎం.శిరీష, యు.కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

మొక్కలు పెంపకం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అమరవ నాయుడు కండ్రిక గ్రామంలో లగడపాటి రాజగోపాల్ తల్లి లగడపాటి రామలక్ష్మమ్మ సొంత నిధులతో ఆమె సూచనల మేరకు మంగళవారం స్థానికులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజమండ్రి నుండి తెచ్చిన 160 మొక్కలను జాతీయ రహదారి నుండి గ్రామం వరకు నాటారు. గ్రామాభివృద్ధికి లగడపాటి రామలక్ష్మమ్మ ఎంతో కృషి చేస్తున్నది తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో లగడపాటి రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో వద్దు ఆశ్రమం ఏర్పాటుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు బాణా శ్రీనివాసులు రెడ్డి, అధిశేష రెడ్డి, రవీంద్ర నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో నెట్బాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ అండర్-19 నెట్బాల్ టోర్నమెంట్ 11 ,12 తేదీలలో నిర్వహిస్తున్నట్టు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 360 మంది క్రీడాకారులు 40 మంది మేనేజర్లు పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్కు వచ్చిన క్రీడాకారులకు అందరికీ ఉచితంగా భోజనం, వసతి సదుపాయం పూర్తి సహాయ సహకారాలు స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్, అఖిలాష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ శ్రావణ్ కుమార్ అందిస్తున్నారని తెలిపారు. అతనితోపాటు టోర్నమెంట్ నిర్వాహకులకు పూర్తి సహకారాలు అందిస్తున్నారు. అదేవిధంగా ఆత్మకూరు మండల పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్రెడ్డి, టోర్నమెంటుకు నిర్వాహకు అవసరమైన ఐర్న్, మైక్, లైటింగ్కు తన వంతు కృషి చేశారని పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.వ్యుయ్య, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తిరుపతయ్య తెలియజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులను చేసుకోవాలని ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఒ వచ్చల లావణ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇందులో అంగన్వాడీ కార్యకర్తలకు సంబంధించి ఉదయగిరి మండలం అప్పసముద్రం 1, జి చెర్లోపల్లి 1, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు సంబంధించి మర్రిపాడు మండలం తిక్కవరం 1, మర్రిపాడు ఎస్సి కాలనీలో ఎస్సి 1, వరికుంటపాడు మండలం కాంచెరువు ఒసి 1, ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు వివాహితులై ఉండాలన్నారు. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, స్థానికులై ఉండాలన్నారు. 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు కలిగిన మహిళలు అర్హులన్నారు జనవరి 11వ తేదీ నుండి 24వ తేదీ లోపు అర్హులైన దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తులు ఉదయగిరి ఐసిడిఎస్ కార్యాలయంలో పనివేళల్లో అందజేయాలని ఆమె కోరారు.

అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కావలి : కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 5 అంగన్వాడీ కేంద్రాలలో హెల్పర్ పోస్టులకు 24వ తేదీలోగా సంబంధిత సచివాలయాల్లోని ఆన్లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కావలి ఐసిడిఎస్ సిడిపిఒ సిహెచ్.పద్మజాకుమారి ప్రకటనలో పిలుపునిచ్చారు. పదవ తరగతి పాసై, 01-07-2022నాటికి 21సంవత్సరాలు పూర్తయి, 35ఏళ్లలోగా వయసు కలిగి, స్థానిక వివాహిత మహిళలు అర్హత కలిగి ఉండాలని తెలిపారు. కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బోగోలు మండలం సి.జె.వి.కండ్రిక(బి.సి.ఎ), జలదంకి మండలం చోడవరం కాలనీ(బి.సి.డి), అల్లూరుపేట(ఎ.సి) గుమ్మలపాలెం(బి.సి.బి)కేంద్రాలలోని అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఆయా కులాల రిజర్వేషన్కు చెందిన అభ్యర్థులను వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు సిడిపిఒను సంప్రదించాలని ఆమె తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులను ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సిడిపిఒ కోరారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అన్ని దానాలలో రక్తదానం గొప్పదని ఆపద సమయంలో పేదవారికి ఎంతగానో ఉపయోగ పడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్బాబు తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని డాక్టర్ ఎస్ఆర్జె డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణంతో సమానమని ఒక వ్యక్తి ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని మనిషి రక్తవసరాలను మనిషి మాత్రమే తీర్చగలరని అందుకే యువత విరివిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన మోటివేటర్ కళాశాల పిడి చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ కుమార్ రెడ్క్రాస్ సెక్రటరీ మహమ్మద్ సాదిక్ హుస్సేన్, జెవిపి నాయకులు కృష్ణప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విక్రమ్ సింహపురి యూనివర్సిటీ 2020-2023 సంవత్సరం విజేతలైన విద్యార్థులు ఆల్ ఇండియా సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొన్న విద్యార్థులకు కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు, పిడి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు.

'గీతాంజలి' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులు ఈనెల 7,8 తేదీలలో గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు(ఐ.పి.ఎస్.జి.ఎం)లో అనేక క్రీడాంశాలలో ఆధిక్యతలో తమ సత్తా చూపి పతకాలు సర్టిఫికెట్స్ సాధించినట్లు కళాశాల సెక్రటరీ ఎన్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు అథ్లెటిక్లో వ్యక్తిగత ఛాంపియన్ షిప్ ఓవర్ ఆల్ తమ కళాశాల విజయ బావుటాను ఎగురవేశారని తెలిపారు. కబడ్డీ, టేబుల్ టెన్నిస్, సింగిల్స్ టేబుల్స్, టెన్నిస్ డబుల్స్ లో విజేతలుగా బాల్ బ్యాడ్మింటన్ రన్నర్స్గా తమ కళాశాల విద్యార్థులు నిలవడం తమకెంతో గర్వకారణమని కళాశాల కోశాధికారి వై విజయశంకర్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.కుమార్ బాబు తమ కళాశాల విద్యార్థులు లాంగ్ జంప్లో ప్రథమ స్థానం ట్రిపుల్ జంప్లో ప్రథమ స్థానం 200, 400 మీటర్ల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారని ఫిబ్రవరి 1 2 3 తేదీలలో విజయవాడలో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోటీలలో కళాశాల ప్రాతినిధ్యం వహిస్తామని తెలిపారు. కళాశాల జాయింట్ సెక్రటరీ కళాశాల పి శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీధర్, ఎస్ ఆర్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టివిఏ ఎల్ ఎన్ కుమార్, కళాశాల పిడి పి అశోక్ కుమార్, అసిస్టెంట్ పిడి హరిప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులను అభినందించారు.

'చలో కావలి'కి పోలీసుల అడ్డంకులు

ప్రజాశక్తి-కావలి

పోలీసులు అరెస్టు చేసిన టిడిపి, వామపక్ష నేతలు

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్ఛార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణ పరిధిలోని బుడమగుంటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద "చలో కావలి" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఇటీవల కావలి నియోజక వర్గంలో దళితులపై అధికారపార్టీ వేధింపులు, వరుసగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో టిడిపి "చలో కావలి" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు కావలి డిఎస్పి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని కూడళ్లలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లి కార్యక్రమానికి హాజరు కావద్దని నోటీసులు ఇచ్చారు. దళితులపై దాడులు నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేస్తారని ఊహించిన పోలీసులు పట్టణంలోని హాస్పిటల్ సెంటర్, ముసునూరు సెంటర్లో, తుమ్మలపెంట రోడ్డు సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద భారీగా మోహరించారు. పట్టణంలోకి వచ్చే ఏవిధమైన వాహనాన్ని కూడా పోలీసుల తనిఖీ అనంతరమే తిరగనిచ్చారు. పట్టణంలోని మరొక అంబేద్కర్ విగ్రహం ఉన్న బుడమగుంట వద్దకు టిడిపి నాయకులు, ఇతర ప్రతిపక్ష నాయకులు హాజరై, పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భగ్నం చేయడానికి ముందస్తు వ్యూహాలు ,ఎత్తుగడలు ఎన్ని వేసినా, సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యోతి బాబూరావు, కాకి ప్రసాదరావు,ప్రకాశం జిల్లా పార్లమెంటరీ కమిటీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు బేతపూడి సురేష్బాబు, ఆయన అనుచరులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాలెపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ అధికారపార్టీ ఎన్ని ఆటంకాలు కల్పించినా, తాము కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. అనంతరం సుబ్బానాయుడును, టిడిపి నాయకులను అరెస్ట్ చేసి జలదంకి పోలీసు స్టేషన్కు తరలించారు.

వామపక్షనాయకులు అరెస్ట్!

"చలో కావలి" కార్యక్రమానికి హాజరవుతున్న అఖిలపక్ష నాయకులను అరెస్ట్ చేసి, కావలి రెండో పట్టణ పోలీసు స్టేషన్కు తరలించారు. సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, తాళ్లూరు మాల్యాద్రి, నాయకులు అమీర్బాషా, కె.వి.పి.ఎస్. జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, న్యూడెమోక్రసి నాయకులు కరవది భాస్కర్, టిడిపి నాయకులు దావులూరు దేవకుమార్, చవల రామకృష్ణ, డాక్టర్ చంద్రశేఖర్, వికలాంగుల జాతీయ కార్యదర్శి మండవ వెంకటరావు, శానం హరి, తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

జనసేన నాయకుల అరెస్టుపై ఖండన

కావలిలో వైసిపి ప్రభుత్వం పోలీస్ వారితో జనసేన నాయకులపై దౌర్జన్యం చేయిస్తూ, చట్ట వ్యతిరేకంగా తమ నాయకులు వెంకటసుబ్బయ్య, పొబ్బ సాయి, వెంకయ్య, రుషికేశ్, సుధీర్ తదితర నాయకులను అక్రమ అరెస్టు చేసి కావలి రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్బధించడాన్ని ఖండిస్తున్నట్లు జనసేన కావలి నియోజకవర్గ ఇన్ఛార్జి అలహరి సుధాకర్ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తేజ అనే దళితునిపై దగదర్తి దగ్గర పెట్రోల్ బంకులో అతి దారుణంగా కొట్టిన వైసిపి నాయకుడు మహేష్నాయుడు వారి అనుచరులు అతనిపై అటెంప్ట్ టు మర్డర్ చేసినా వారికి ఏదో తూ.తూ. మంత్రంగా అరెస్ట్ చేసినా వారిపై 307 కేసు నమోదు చెయ్యకుండా వైసిపి నాయకుల ఒత్తిడి మేరకు బాధితుడికి న్యాయం చేయకపోగా బెయిల్పై వెంటనే వదిలి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి వీలులేని విధంగా జనసేన నాయకులను అరెస్ట్ చెయ్యడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కడం కాదా.. అన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిర్బంధ పాలన సాగిస్తుందని దళితులపై జరుగుతున్న దాడులు అక్రమ కేసులకి నిరసనగా చలో కావలి కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని మండల టిడిపి కన్వీనర్ మాలపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాలను కావలిలో జరుగుతున్న నిరసనకు తెలిపేందుకు వెళుతున్న మండలంలో పార్టీ నాయకులను అడ్డుకోవడం సరికాదని, వైసిపి పాలనలో దళితులకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రజలు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్బాబు, తెలుగు యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య, పార్టీ సీనియర్ నాయకులు దొడ్ల అంజయ్య కాంద్ర రఘురాం నాయుడు, యర్రం. వెంకటేశ్వర్ రెడ్డి, కోడూరు వెంకటేశ్వర్రెడ్డి, ఆవల సురేష్, సూరపనేని మస్తాన్, పొట్టేళ్ల హరిబాబు, యు.రవి, క్రాంతి స్వర్ణ పవన్కుమార్, నాయకులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో దళితులపై దాడులు

ప్రజాశక్తి-అల్లూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వంలో దళితులపై దాడులు నానాటికి పెచ్చుమీరు పోతున్నాయని టిడిపికి చెందిన పలువురు దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నల్ల కండువాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయ వివరించారు. కావలి నియోజక వర్గంలో గూండాయిజం నడుస్తుందని అందుకు ఉదాహరణ అధికార పార్టీ నేతల దౌర్జన్యకాండతో ముసునూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల కరుణాకర్ మృతి చెందడం జరిగిందన్నారు. అలాగే కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్ష చెన్నయ్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఇటీవల దగదర్తి మండలం ఉలవపాళ్ల పెట్రోల్ బంకు వద్ద రూ.30 వేలకు డీజల్ పట్టనందుకు గోచిపాతల తేజ అనే యువకుడిపై ఎంపిటిసి మహేష్ నాయుడు మారణాయుధాలతో విచక్షణారహితంగా దాడికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. దళితులపై జరిగే అన్యాయాలపై శాంతియుతంగా నిరసన తెలుపుకునేందుకు చలోకావలి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పోలీసులు జిఒ నెంబర్ 1 ప్రకారం నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను జగన్ హరించి వేస్తున్నారని దుయ్యబట్టారు. వైసిపికి ఓట్లువేసి దళితులు తీవ్రంగా మోసపోయారని తెలియజేశారు. ఇకనైనా దళితులు మేల్కొని ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. దళితులపై నిత్యం దాడులు జరుగుతుంటే పోలీస్ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. రాజకీయ నేతల ప్రలోభాలకు లొంగి పోలీసులు అధికార పార్టీ నేతలకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో చెంతాటి రాజశేఖర్బాబు, అరగల రమణయ్య, కావలి జగన్ మోహన్రావు,శీనయ్య, వెంకయ్య తదితరులున్నారు.

పోలేరమ్మ సేవలో మంత్రి, ఎంపి, ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అల్లూరు



మండల కేంద్రం స్థానిక పేటలో ఏర్పాటుచేసిన పోలేరమ్మ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మహిళలు పోలేరమ్మకు అత్యంత ప్రీతిపాత్రమైన సద్ది నివేదన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు అలాగే వైసిపి ఆఫీస్ వద్ద ట్రాలీ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలను కళాశాల విద్యార్థులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా కళాశాలలో ముగ్గులను వేసి సంక్రాంతి పండుగ విశిష్టత గురించి కళాశాలవిద్యార్థులకు అవగాహన కలిగించామన్నారు.

సిఐటియు మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సిఐటియు 17వ అఖిలభారత జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇందుకూరుపేట ఆటో స్టాండ్ దగ్గర స్టాండ్ గౌరవ అధ్యక్షులు చాన్బాషా ఆధ్వర్యంలో సిఐటియు 17వ అఖిల భారత మహాసభలు జనవరి 18 నుండి 22 తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పోరాడే సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్స్ తీసుకుని వచ్చిందని, ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం కూడా లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి సైతం నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నారని జిఒ నెంబర్ 1 ద్వారా బ్రిటీష్ కాలం నాటి చట్టాలను తీసుకొని వచ్చి ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బెంగళూరులో జనవరి 18 నుంచి జరిగే అఖిల భారత మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. జనవరి 22వ తేదీన బెంగళూరు మున్సిపల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు రాజా, మండల ఆటో యూనియన్ నాయకులు చాన్బాషా, వెంకయ్య, నరసింహ మనోహర్, బర్రి ప్రసాద్, మండల సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, కోనేటి వెంకయ్య, వేణు, లీగల్ అడ్వైజర్ శ్యామ్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సిఐటియు ఆల్ ఇండియా 17వ మహాసభను జయప్రదం చేయడానికి పుచ్చలపల్లి సుందరయ్య భవనం ఆవరణంలో మంగళవారం జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సిఐటియు నాయకులు మాట్లాడుతూ 18 నుండి 22వ తేదీ వరకు బెంగళూరులో జరిగే ఆల్ ఇండియా సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జిఒ నెంబర్ ఒకటిని రద్దుచేసి సభలు సమావేశాలు ర్యాలీలు యథావిధి జరిగేలా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలపై చేపట్టే నాయకులపై అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేపట్టడం దుర్మార్గమైన చర్యని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులున్నారు.

అంగన్వాడీలకు రూ.26వేలు వేతనమివ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆత్మకూరు ఆర్డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఆర్డిఒ కరుణకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సెంటర్ పరిధిలోని పేద, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకి అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లో మౌలిక వసతులు లేవని, కొన్ని కేంద్రాల్లో అసలు విద్యుత్ సౌకర్యం లేదని, విద్యుత్ సౌకర్యమున్న ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదన్నారు. టిఎ, డిఎలు గత ఐదు సంవత్సరాల కాలంగా ప్రభుత్వం చెల్లించడం లేదని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అమలకు కొన్ని ప్రాజెక్టుల్లో గత ఆరు నెలల నుండి బిల్లులు చెల్లించడం లేదని, దీనివల్ల అంగన్వాడీలు అప్పులు చేసి, లబ్ధిదారులకు ఆహారం వండి పెడుతున్నారని తెలియజేశారు. రకరకాల యాప్లు తీసుకొని వచ్చి, పని భారం పెంచారు కానీ వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని, గ్రామాల్లో నెట్ సౌకర్యం ఉండటం లేదని, ఫేస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఉద్యోగ భద్రత లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సూపర్వైజర్ పోస్టుల్లో వయోపరిమితి తొలగించాలని, తదితర అంగన్ వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి పి.రాధ, మాజీ కార్యదర్శి సుజాత, సెక్టార్ లీడర్లు సుప్రజ, దొరసానమ్మ, రుతమ్మ, విజయమ్మ, పుష్పకళ, మస్తానమ్మ, పద్మావతి, శ్రీదేవి, గుల్జార్ బేగం, రమణమ్మ, లక్ష్మిప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : అంగన్వాడీ వర్కర్లకు, ఆయాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫేస్ యాప్ను రద్దు చేయాలని జిల్లా నాయకురాలు ఎల్వి శేషమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం తహ శీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, రిటైర్డ్ అయిన తర్వాత 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, చివరి జీతాన్ని పింఛన్గా ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇస్తున్న సరుకులు నాణ్యమైనవి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజేశ్వరి, కవిత పాల్గొన్నారు.

కొడవలూరు : అంగన్వాడీ వర్కర్లకు, ఆయాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫేస్ యాప్ను రద్దు చేయాలని అంగన్వాడీ జిల్లా నాయకురాలు ఆర్.సునీత డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నరసింహ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్పేట

మండలంలోని హసనాపురం, అనుమసముద్రం, పెద్దబ్బీపురం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను మంగళవారం జిల్లా ట్రైనీ కలెక్టర్ జి.విద్యాధరి పరిశీలించారు. హసనాపురం గ్రామంలోని గ్రామ కొలనును అనుమసముద్రంలోని వైఎస్ఆర్ జలకల బోరును చిన్నబ్బీపురం గ్రామంలోని చెక్ డ్యాంను పరిశీలించారు. అలాగే ఉపాధి పనుల వల్ల కలిగే లాభాలనురైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆ పనులకు సంబంధించిన వివరాలను ఉపాధి సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎఎస్పేటలోని సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పరిశీలించి డాక్టర్ మంజులమ్మను అడిగి వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ పిడి నిర్మలాదేవి, ఆత్మకూరు క్లస్టర్ ఎపిడి శంకర్ నారాయణ, ఎపిఒ నవీన్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

కెనరా బ్యాంక్
మాధవనగర్ బ్రాంచి, బెంగుళూరు

APPENDIX-IV UNDER ACT- RULE 8 (1)
స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4))
(స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3 తో చదువుకునే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, **కెనరాబ్యాంక్, మాధవనగర్ బ్రాంచి, నెం.12/6, కుమార్ కాట్ లేఅవుట్, మాధవనగర్, బెంగుళూరు-560001,** యొక్క అధీకృత అధికారి నోటీసులో పేర్కొన్న లోనుబకాయి **04.04.2022 తేదీనాటికి రూ.12,15,42,709/- (అక్షరాల పన్నెండు కోట్ల పదిహేను లక్షల నలభై రెండు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు ఛార్జీలు** నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు: 1) మెస్సర్స్ శ్రీ సాయి ఇన్ఫ్రాటెక్,** డోర్ నెం.1-35, మాదరాజుగూడూరు, కాకుపల్లి బిట్-II, నెల్లూరు రూరల్, యస్పియస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524126, మరియు యూనిట్: నెం.56, సాయినగర్ లేఅవుట్, అలనహల్లి గ్రామము, కసబ హుబ్లి, మైసూర్-570014, **2) జి.పార్థసారథి నాయుడు,** 18-1-46/J/12, ప్రశాంతినగర్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501, **3) ఐ.వెంకటేశ్వర్లు,** #1-35, మాదరాజుగూడూరు, కాకుపల్లి బిట్-2, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524126, **4) యన్.హరీష్కుమార్ రెడ్డి,** ఫ్లాట్ నెం.306, సత్యనారాయణ అపార్ట్మెంట్, పుట్ట వీధి, బాలాజీనగర్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524126, **5) కె.సీత, భర్త: అశోక్కుమార్,** కంకనాలపాటి లింగంపాడు, దొరవారిసత్రం గ్రామము, నాయుడుపేట మండలం, ఆంధ్రప్రదేశ్-524126 **మరియు ఇక్కడ కూడా: కె.సీత, భర్త: అశోక్ కుమార్,** హెచ్.నెం.301, సద్గురు కృప అపార్ట్మెంట్స్, 2వ క్రాస్ ఎ సెక్టార్, అమృతనగర్, బెంగుళూరు-560092, **6) కంకనాలపాటి కృష్ణచైతన్య, తండ్రి: అశోక్కుమార్,** కంకనాలపాటి లింగంపాడు, దొరవారిసత్రం గ్రామము, నాయుడుపేట మండలం, ఆంధ్రప్రదేశ్-524126 **మరియు ఇక్కడ కూడా: కంకనాలపాటి కృష్ణచైతన్య, తండ్రి: అశోక్కుమార్,** హెచ్.నెం.301, సద్గురు కృప అపార్ట్మెంట్స్, 2వ క్రాస్ ఎ సెక్టార్, అమృతనగర్, బెంగుళూరు-560092 వార్లని కోరుతూ ది.**25.07.2022** న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

ఋణగ్రహీత నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 & 9 తో చదువుకునే సదరు చట్ట ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **05 జనవరి 2023న స్వాధీనం చేసుకున్నారు.**

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్థికి సంబంధించి ఎట్టిలావాదేవీలైనను లోనుబకాయి **04.04.2022 తేదీనాటికి రూ.12,15,42,709/- (అక్షరాల పన్నెండు కోట్ల పదిహేను లక్షల నలభై రెండు వేల ఏడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు మొ॥ **కెనరాబ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

టైటిల్ హోల్డర్ యొక్క పేరు: శ్రీ యన్.హరీష్కుమార్ రెడ్డి.

నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, ప్రస్తుతము శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిష్ట్రేషన్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, నెల్లూరు బిట్-I ఏరియా, పట్టా నెం.122, పాత సర్వే నెం.1576/333, 1576/334, 1576/335, న్యూ సర్వే నెం.632 & 633 నందు య॥ 10.02 సెం॥ విస్తీర్ణములో య॥ 5.76 సెం॥ స్థలమును ''శ్రీహరి నగర్'' పేరుతో ఇంటి స్థలములుగా మార్చగా అందులో అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాన్ ప్రకారము ''సి''-బ్లాక్లో 38 అంకణములు మరియు 64 చ॥అ॥ లేదా 311.11 చ॥గ॥ విస్తీర్ణములోని ప్లాట్ నెం.17 ఖాళీస్థలము మరియు **దీనికి హద్దులు: తూర్పు:** యమ్.పి. ప్రకారము ఇప్పటికేవున్న 100 అ॥ వెడల్పుగల బైపాస్ రోడ్డు, ఈ దిశలో కొలతలు 40'-00''; **దక్షిణం:** బద్దేవోలు శ్రీహరిరెడ్డి మరియు ఇతరులచే నారె మనోజ్కుమార్కు అమ్మిన ప్లాట్ నెం.18, ఈ దిశలో కొలతలు 70'-00''; **పడమర:** నారె హరీష్కుమార్రెడ్డి యొక్క ప్లాట్ నెం.09, ఈ దిశలో కొలతలు 40'-00''; **ఉత్తరం:** ప్లాట్ నెం.16, ఈ దిశలో కొలతలు 70'-00''.

తేది : 05-01-2023 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : బెంగుళూరు — **కెనరాబ్యాంక్**

మైపాడులో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్రెడ్డి

దేశంలో ఎక్కడా లేనివిధంగా అతి తక్కువ సమయంలో ప్రజల మనసుల్లో స్థానాన్ని సంపాదించి కేవలం 9 నెలల కాల వ్యవధిలో ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన ఘనత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి చెందుతుందని కోవూరు నియోజకవర్గ ఇన్ఛార్జి పోలంరెడ్డి దినేష్రెడ్డి కొనియాడారు. మంగళవారం మండలంలోని మైపాడు పడమటి పాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పెద్దఎత్తున ఆయనకు పూలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసి సామాజిక వర్గాల వారిని, ముఖ్యంగా మత్స్యకారులను వైసిపి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగక పోగా రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలతో రాష్ట్ర ప్రజలు బతుకు భారంగా మారిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఒక రోడ్డుని కూడా వేసిన పాపానపోలేదన్నారు. టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, బిసి సెల్ నాయకులు గంపల అనిల్, సీనియర్ నాయకులు లెనిన్, కొండూరు సుధాకర్ రెడ్డి, మునగాల రంగారావు, మైనార్టీ నాయకులు ఇంతియాజ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

'డివైఎఫ్ఐ' ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : దేశంలో యువత, విద్యార్థుల గురించి నిరంతరం ఆలోచిస్తూ వారికి ఉల్లాసం కలిగించేలా మానసిక దృఢత్వం పెంచేలా ప్రతియేటా సంక్రాంతి పండగ సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ ఫుట్ బాల్, షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలను 13, 14, 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నాయకులు నందా శ్రీను తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులందరూ పాల్గొని క్రీడలను జయప్రదం చేయాలని కోరారు. టీమ్స్ ఎంట్రీ నమోదు కోసం జెకె సైకిల్ షాప్ బిఎస్ఆర్ సెంటర్, మదీనా జ్యువెలరీ షాప్ మెయిన్ బజార్, సాలా కూల్ డ్రింక్ షాప్ మున్సిపల్ బస్టాండ్, సెల్ నెంబర్లు 9701697301, 9705386857, 7382020964 సంప్రదించాలన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 106 / 2014
O.S. No. 96 / 2012

గుర్రం రమేష్ - డి.హెచ్.ఆర్స్
Vs
మద్దెల శ్రీనివాసుల(Died)
మరియు వగైరాలు - జె.డి.ఆర్స్

వేలం ప్రకటన

పై నంబరు ఇ.పి.లో ఈ క్రింది షెడ్యూల్ దాఖలా జె.డి.ఆర్స్.కి చెందిన స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు **తేది: 10-2-2023న ఉదయం గం॥ 10.30 ని॥ల** నుంచి బహిరంగ వేలం జరుపుదురు. కావున వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి షరతులకు లోబడి క్రింది షెడ్యూలు ఆస్థిని వేలం పాటలో పాడుకోవచ్చునని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పాత ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్, గుడ్లూరుమండలం, పూరేటిపల్లి @ సీతారామపురం గ్రామంలోని సర్వే నెంబరు. 234/1 లోని య.0-51 ట్లు భూమికి **హద్దులు:- తూర్పు:** చిట్టూరి పుల్లయ్య, బెజవాడ నరశింహ్మం మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** మద్దెల వెంకటేశ్వర్లు భూమి, **పడమర :** గుమ్మా కోటిలింగం భూమి, **ఉత్తరం :** పంట కాలువ.

DHR Value : Rs. 2,00,000-00
Amin Value : Rs. 3,57,000-00
MVC Value : Rs. 87,210-00

వై. సాంబశివ రావు
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్
కందుకూరు